కోర్టు హాలంతా కిటకిట లాడుతూ ఉంది. ఆ రోజు బాలఫకీర్ బాబా కేసు విచారణకి వచ్చింది.

ప్రాసిక్యూషన్ మొదటి సాక్షిగా కేసు ఇన్వెస్టిగేట్ చేసిన ఇన్స్పెక్టర్‌ని విచారించాడు ప్రాసిక్యూటర్.

"పధ్నాలుగో తేదీ ఉదయం ఫిర్యాదీ టెలిఫోన్ పిలుపు పురస్కరించుకుని మీరు బాలాఫకీర్ బాబా ఆశ్రమానికి వెళ్ళారా?"

# నాకీ జీవితం వద్దు

"అవును"

"అక్కడమీరేం గమనించారో వివరించండి"

"మంచి మాటలతో లోబరచుకుని తనపై బాబా అత్యాచారం జరిపాడని ఫిర్యాది ఇచ్చిన రిపోర్టు ఆధారంగా వెళ్ళి వివరాలు పరీక్షించాం. తరువాత కొన్ని పరీక్షలు జరిపించాం.

"మీరు జరిపించిన పరీక్షల వివరాలు కోర్టు వారికి విన్నవించగలరా?"

"ఫిర్యాది దుస్తులు వైద్యపరీక్షకి పంపాం. ఇదిగో డాక్టర్ రిపోర్టు."

ప్రాసిక్యూటర్ జడ్జివైపు తిరిగి "మిస్టర్ జస్టిస్! దీన్ని ప్రాసిక్యూషన్ తరపున 'ఎగ్జిబిట్ వన్' గా నమోదు చేసుకోండి" అని.

"దట్సాల్ మిస్టర్ జస్టిస్. ది డిఫెన్స్ మే క్రాస్ ఎగ్జామిన్" అన్నాడు.

జడ్జి బాబా వైపు తిరిగి.

"తమ పక్షాన న్యాయవాది ఎవరైనా ఉన్నారా? లేక తమరే క్రాస్ ఎగ్జామిన్ చేస్తారా?" అన్నాడు వినయం ఉట్టిపడేలా. బాబా చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు.

బాబా భక్తబృందం ఉపాధ్యకుడు లేచి

"మేం బాబా గారి తరుపున వాదించడానికి లాయర్ నిరూపాక్షని నియమించాం" అని వినౌన్స్ చేశారు.

ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. లాయర్ నిరూపాక్షపేరు మోసిన క్రిమినల్ లాయరు. మర్డర్ కేసులు తప్ప స్వీకరించడు. ఫీజు అయిదంకెల్లో ఉంటుంది.

లాయర్ నిరూపాక్ష ఇన్‌స్పెక్టర్ వైపు తిరిగి,

"ఫిర్యాదీ వర్తికగారిపై జరిగింది అత్యాచారమేనని, దానికి కారణం బాబాయేనని మీరు ప్రవేశపెట్టిన సాక్ష్యం ఎలా నిరూపించగలదో తెలియపరుస్తారా?" అన్నాడు.

"మీరు అప్పుడే ఆర్గ్యుమెంట్స్‌కి వెళ్తున్నారు. ప్రస్తుతం నడుస్తోంది సాక్షుల పరీక్ష. అయినా అడిగారు గనుక చెబుతున్నాను. ఇలాంటి వాటికి ఎవరూ కిటకీల దగ్గర సాక్షుల్ని నియమించుకోరు. కేసు 'సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్' పై ఆధారపడినడుస్తుంది. నా సాక్ష్యంపై మీరు ఏదైనా క్రాస్ ఎగ్జామిన్ చేసే లాగయితే చెయ్యండి." అన్నాడు ఇన్‌స్పెక్టరు తన 'లా' పరిజ్ఞానమంతా ఉపయోగించి. అతనికి బాబామీద అట్టే గౌరవం లేదు.

లాయర్ నిరూపాక్ష నవ్వుతూ, "ప్రాసిక్యూషన్‌వారు ఇవాళ నాకొక కొత్త సంప్రదాయం గురించి వివరించారు. అదేమిటంటే సాక్షుల్ని 'నియమించుకోవడం' కీప్ ఇట్ అప్ మిస్టర్ ప్రాసిక్యూటర్, ... నా... సరైన ఆధారాలు లేనికారణాన... ప్రెయర్ ఫెడేషన్ నాట్ రెండర్... మీ సాక్ష్యం మొత్తం కొట్టి వేయవలసిందిగా కోర్టువారిని అభ్యర్థిస్తున్నాను.

జడ్జికొంచెం ఇబ్బందిగా "ఇట్ ఇజ్ టూ ప్రిమెచ్యూర్ టు ఆస్క్. దట్ మిస్టర్ నిరూపాక్ష! మీ వే, ఐ రిజర్వ్ మై రూలింగ్, ప్రొసీడ్ విత్ యువర్ నెక్స్ట్ విట్ నెస్" అన్నారు.

బాబా భక్తసంఘానికి జడ్జి అధ్యక్షుడు.

ప్రాసిక్యూషన్ రెండవసాక్షిగా ఆశ్రమంలో పనిచేసే పని మనిషిని పిలిచారు.

"పధ్నాలుగో తేదీ ఉదయం ఏడుగంటలకి నువ్వేం చేస్తున్నావ్?"

"ఎప్పటిలాగే ఆశ్రమం ఊడుస్తున్నాను బాబయ్యా!"


"ఆ రోజేమైనా ప్రత్యేకత కనిపించిందా?"

"అయ్, అన్ని గదులూ ఊడుస్తూ బాబాగారి గదికూడా ఊడుద్దామని గదిలో అడుగుపెట్టాను బాబయ్యా!"

"అప్పుడు నీకేం కనిపించింది?"

"గదిలో అమ్మగారు వెల్లికితలా...

"ఆగు! ఆగు! అమ్మగారంటే ఈ కేసులో ఫిర్యాదీ 'వర్తిక' గారేనా?"



"ఆరే బాబయ్యా!"

"ఆవిడ మీ ఆశ్రమానికి తరుచూ వస్తూ ఉండేవారు?"

అయ్! వచ్చే వోరేనండీ! కాని చీకటి పడగానే ఎల్లిపొయ్యేవోరండి. ఆవేల... అదే పదమూడో తారీఖు సాయంత్రం గూడా అలాగే ఎల్లిపోనారండి. కాని పధ్నాలుగో తారీకు ఉదయం. అంతెల్లుద్దున్నే... ఆ పరిస్థితిలో కనిపించారు బాబయ్యా!"

"ఏ పరిస్థితిలో కనిపించారో వివరంగా చెప్పు"

"బట్టలు చెదిరిపోయున్నాయండీ! అయ్యన్నీ ఎందుగ్గాని వాక్క ముక్కలో కాపురం సేసే ఆడోరి గదిలోకి రాత్రి పూట తోసుకువెడితే ఎలా కనిపిస్తారో అలాకనిపిచ్చారండీ ఆయమ్మ."

"దట్సాల్ మిస్టర్ జస్టిస్", అని "యువర్ విట్నెస్" అన్నాడు లాయరు విరూపాక్షతో.

లాయర్ విరూపాక్ష పనిమనిషి వైపు తిరిగి.

"నువ్వు చూసినపుడు ఆమె వంటిపై ఘర్షణ తాలూకా చిహ్నాలేమైనా గోచరించాయా?" అన్నాడు.

"అయ్ బాబోయ్ అంటే ఏంది సాబయ్యా" లాయర్ విరూపాక్ష సమాధానం చెప్పకుండా.

"నువ్వేం చదువుకున్నావ్" అని అడిగాడు.

"నాను సదువేటి బాబో... అం బహో... అవే అక్షరాలు వొచ్చేతలికి నాసిన్న సెల్లి పుట్టేసినాది '[illegible]వంజా', అవి మా అమ్మ బడి మానిపించేసినాది."

"మరి పదమూడో తేదీ, పధ్నాలుగో తేదీ అని తారీఖులు అంత ఖచ్చితంగా ఎలా చెప్తున్నావ్"

"అదే బాబు. అదాండీ? లక్ష్మోరం, శుక్రోరం అంటే తమరు ఏల్లకోరవి, యిట్టాగే సెప్పాలని' అరుగో ఆ బాబే..." అంటూ ప్రాసిక్యూటర్ వంక చూడగానే ఆగిపోయింది అతను గుర్రుమడం గమనించి.

లాయర్ విరూపాక్ష జడ్జివైపు తిరిగి, "వాట్ దిస్ మిస్టర్ జస్టిస్. ఎక్లియర్ ఎగ్జాంపుల్ ఆఫ్ అన్‌డ్యూయిన్ ఫ్లుయెన్స్" అని, తిరిగి పనిమనిషి వైపు మళ్లి,

"నువ్వు చూసినప్పుడామె ఎలా వుంది? వంటిమీద ఏమైనా దెబ్బలు గానీ, పెనుగులాడినట్లుగానీ, రక్కినట్లుగానీ, ఆమెబాధపడుతున్నట్లు గానీ వున్నదా?"

"లేదు బాబయ్యా! హాయిగా కళ్ళు మూసుకుని పడుకుని ఉంది. చాలా కుశాలగా ఆపింది" అంది.

"దట్సాల్" అన్నాడు లాయర్ విరూపాక్ష.

తర్వాత కోర్టు సమావేశం అయినప్పుడు ప్రాసిక్యూషన్‌వారు తమ సాక్షిగా వర్తకినే పిలిచారు.

"పదమూడో తేదీ రాత్రి మీరు ఆశ్రమానికి వెళ్లారా?"

"వెళ్లాను. ఆశ్రమంనించి ఇంటికొచ్చాక మళ్లీ రాత్రి వెళ్లాను"

"ఎందుకు వెళ్లారు?"

"మాకు చాలాకాలంగా సంతానం లేదు. ఆ సాయంత్రం ప్రత్యేకదీక్ష ఇస్తానని బాబా అన్నారు. ఆయన మాటలు నమ్మి వెళ్లాను.

"అక్కడ ఏం జరిగింది?"

"దీక్ష పేరుతో నన్ను పూజామందిరంలోకి తీసుకెళ్ళి అక్కడ బాబానాపై అత్యాచారం చేశారు"

"అంటే బలాత్కారం చేశారా?"

"లేదు నన్ను 'హిప్నొటైజ్' చేశారు. నేను 'ట్రాన్స్' లోకి వెళ్ళివుండగా నాపై హీనంగా అత్యాచారం జరిపారు."

"యు మే క్రాస్ ఎగ్జామిన్"

లాయర్ విరూపాక్ష వర్తకి వైపు తిరిగి,

"బాబా మిమ్మల్ని హిప్నోసిస్‌లోకి తీసుకవెళ్ళారని అన్నారుగదా! మీరు హిప్నోసిస్‌లో వుండగానే మీపై అత్యాచారం జరిపారనా మీ అభియోగం?

"అవును"

"అయితే, డిస్ట్రాప్స్‌లో వున్న మీకా విషయం ఎలా తెలిసింది?"

"కాదు... కాదు... ట్రాప్స్‌లోంచి బైటకొచ్చాకనే ఆయన నాపై అత్యాచారం చేశారు"

"అయితే మీరెందుకు ప్రతి ఘటించలేదు?"

వర్తకి తడబడుతూ, "నాకు ఏం జరుగుతోందో అర్థం కాలేదు" అన్నది.

లాయర్ విరూపాక్ష నవ్వుతూ, "అప్పుడర్థం కాని విషయం ఇప్పుడు... ఇప్పుడు... ఇంటికెళ్ళి మీ భర్తతో సంప్రదించాక అర్థం అయింది, అంటారు, అంతేనా?"

ప్రాసిక్యూటర్ అభ్యంతరం చెప్పబోతూండగా తిరిగి లాయర్ విరూపాక్ష చప్పున.

"మీరూ, మీ భర్తా ఫెర్టిలిటీ టెస్టుల చేయించుకున్నారా?" అన్నాడు.

ప్రాసిక్యూటర్ హడావిడిగా లేచి, "మై లెర్నెడ్ ఫ్రెండ్ విరూపాక్షగారు తన మామూలు టెక్నిక్ ప్రకారం కేసుని కలగాపులగం చెయ్యడానికే గౌరవనీయుడయిన ఆమె భర్త ఇందులోకి ఈడ్చి 'బ్లాక్‌మెయిల్' చెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. ఇ అబ్జెక్ట్"అన్నాడు.

లాయర్ విరూపాక్ష కనుబొమ్మలు చిట్లించి.

"బ్లాక్ మెయిలా?" అని నవ్వి "ప్రాసిక్యూటర్ గారు ఆవేశంలో భాషమర్చిపోతున్నట్లున్నారు... ఒక వ్యక్తి దగ్గర ఏదో రహస్యమైన విషయం చట్టవిరుద్ధమైంది ఉంటే తప్ప ఎవరూ బ్లాక్‌మెయిల్ చెయ్యలేరు. దో సచ్ బ్లాక్ మెయిలింగ్ ఈజ్ ఎగైన్స్ యాన్ అఫెన్స్ ఇన్ ఇట్ సెల్ఫ్... ఏదీ,నే, మిస్టర్ జస్టిస్ న్యాయపరిరక్షణ కోసం నా ప్రశ్నని అనుమతించవలసిందిగా కోరుతున్నాను" అన్నాడు.

"అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్. ఆ ప్రశ్నకు జవాబు చెప్పండి" అని నిర్దేశించాడు వర్తకిని జడ్జి.



చిన్న పిల్లల క్లాసులో నాణెంమీద పాఠం చెప్తున్న టీచర్ ఒక కుర్రాడి చేతిలో రూపాయి బిళ్ళ పెట్టి...
"ఇది ఏమిటో చెప్పు?"
కుర్రాడు ఆలోచించి.
"బొరుసు" అన్నాడు.
వంశీ, కొత్తగూడెం

వర్తకి బలహీనంగా, "మేం ఆ టెస్టులు చేయించుకున్నాం" అంది.

"వాటిని... ఆరిపోర్టులని... కోర్టులో ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను" అన్నాడు లాయర్ విరూపాక్ష.

"గ్రాంటెడ్. రేపు ఆరిపోర్టులు ప్రవేశపెట్టండి. ది కోర్టు ఇజ్ ఎడ్జర్న్‌డ్ ఫర్ టుమారో" అన్నారు జడ్జి.

ఆ రోజు రాత్రి వర్తకి భర్త ఆశ్రమానికి వెళ్ళాడు.

"స్వామీ! నేను మీ మీద కేసు ఉపసంహరించుకుంటాను. మీరు మాత్రం ఆ సాక్ష్యాలకోసం పట్టుబట్టకండి" అన్నాడు."

బాబా చాలాసేపు మౌనంగా ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"ఇంత జరిగాక వర్తకి గారినేం చేస్తారు?" అని అడిగాడు తర్వాత.

"వర్తకీ నేను విడి విడిగా ఉంటాం. చట్టరీత్యా విడాకులు దొరక్కపోవచ్చు."

"బాబా మళ్ళీ ఆలోచనలో పడి "నా సమాధానం రేపు కోర్టులో చెబుతాను" అన్నాడు.

* * * * * *

మర్నాడు కోర్టు ప్రారంభం కాగానే లాయర్ విరూపాక్ష తన క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగిస్తూ పోలీస్‌వారిని తను కోరిన సాక్ష్యాలను ప్రవేశపెట్టారా, అని అడిగాడు.

ఈ కేసులో ఇంతవరకూ నోరు విప్పని బాబా మొదటిసారిగా మాట్లాడుతూ.

"ఇక ఏ సాక్ష్యాలూ వద్దు. నేను నేరం ఒప్పుకుంటున్నాను" అన్నాడు.

కోర్టులో విపరీతమైన సంచలనం.

బాబా కొనసాగిస్తూ, "నిజానికి ఇది నేరంగూడా కాదు. వివాహిత స్త్రీతో పర పురుషుడు భర్త అనుమతితో సంబంధం పెట్టుకుంటే అదినేరం కిందికి రాదు. అయినా నేనిప్పుడు ఆ బుజువుల జోలికి పోదల్చుకోలేదు. కాని కోర్టువారిని ఒకే ఒక కోరిక కోరదల్చుకున్నాను. కాని అది మీ చట్టాల ప్రకారం వీలవుతుందో లేదో నాకు తెలీదు." అన్నాడు.

జడ్జి భక్తి శ్రద్ధలతో ముందుకు వంగి,


"సెలవివ్వండి స్వామీ" అన్నాడు.

"నేను చేసింది నేరంఅయితే నా జీవితంలో పదేళ్ళు మీజైల్లో గడపడానికి నాకేమీ అభ్యంతరం లేదు. కాని నేను చెయ్యని నేరానికి నన్ను పాతికేళ్ళు జైలులో బంధించారే దానికి ఎవర్ని శిక్షిస్తారు? ఎవర్ని శిక్షించి తిరిగి ఆ పాతికేళ్ళు నాకు ఇప్పించగలుగుతారు?"

కోర్టుహాలంతా బాబా మాటల్ని సూది పడితే చప్పుడయ్యేంత నిశ్శబ్దంగా వింటున్నది.

"వివరంగా చెబుతాను వినండి. నాకు మూడో ఏటనే గడ్డాలూ, మీసాలూ మొలిచాయి. ఏదో హార్మోన్ల లోపం వలన అలా జరుగుతుందట. దానికి వైద్యం చేయించి నా ఆరోగ్యం చక్కదిద్దాలని నా తండ్రి అనుకోలేదు. నేను ముస్లింని అయినా నేను శివుడి అవతారాన్నని, అదనీ, ఇదనీ జనం నమస్కారాలు చేస్తోంటే నాతండ్రి దాన్ని డబ్బు సంపాదనకి సులువైన మార్గంగా భావించాడు ఈ డబ్బుతో నాతమ్ముడికి పెద్ద చదువులు చదివించాడు. చెల్లెలికి పెద్ద సంబంధం తెచ్చాడు. నాకిక్కడ సన్యాసి జీవితం ప్రసాదించి తను విలాసవంతమైన జీవితం అనుభవించాడు.

నాతోటి పిల్లలు గోళీలాడుకునే వయసులో నేను చేతుల్లో నుండి విభూతి ఎలా రప్పించాలో అభ్యసించడంలో నిమగ్నమైఉన్నాను. నాతోటిపిల్లలు బొంగరాలాడుకునే వయసులో నేను అరిచేతులో హారతి కర్పూరం ఎలా మండించాలో నేర్చుకుంటూగడిపాను. నిజం... అద్భుతశక్తులనేవి ఉంటే ఉండవచ్చు..కాని...



నాకుమటుకు ఏ అద్భుత శక్తులూ లేవు. నేను చేసినవన్నీ గారడీలే.

అలా, నన్ను నాతండ్రి మెల్లమెల్లగా ఈ వలయంలోకి, ఈ ఊబిలోకి దింపాడు. నాకు పదిహేను, పదహారేళ్ళు వచ్చే సరికే ఇందులో బాగా కూరుకుపొయ్యాను.

వర్తికిగారి భర్త వద్ద సెక్స్ పరంగా ఏ లోపమూ లేదు. కాని పిల్లల్ని కలిగించే శక్తి మాత్రం లేదని డాక్టర్ రిపోర్టులు తెలియపరచాయి. ఈ ఆధునిక ప్రపంచంలో డోనర్‌ల ద్వారా కృత్రిమగర్భధారణకి అవకాశం ఉన్నా ఎయిడ్స్ భయంతో ఆయన ఆ పద్ధతిని ఒప్పుకోలేదు.

సో, వర్తికి గారిని గర్భవతిని చెయ్యడం మా ముగ్గురి మధ్య కుదిరిన ఒప్పందం... అయితే దురదృష్టవశాత్తు ఈ సంగతి ఓ ఆశ్రమవాసికి తెలిసింది. అప్పుడు వర్తికిగారి భర్త ప్లేటుమార్చి వర్తికిగారిపై ఒత్తిడి తీసుకుని వచ్చి నాపై ఈ అభియోగం మోపారు.

ఇప్పుడు కోర్టువారికి నాది ఒక్కటే విన్నపం. వర్తికిగారికీ నాకూ మధ్య ప్రేమ అంకురించి వృద్ధి అయింది.

జైల్లో నాతో పాటు వర్తికిగార్ని కూడా ఉంచండి!
మేం కలిసివుండే ఏర్పాటు చెయ్యండి!
నా బాల్యాన్ని నాకు తిరిగి ఇవ్వలేరు!
నా యవ్వనాన్ని నాకు మిగల్చండి!
నాకీ జీవితం వద్దు!"

అంటూ మౌనంగా తలవాల్చుకుని ఉండిపోయాడు.

ప్రాసిక్యూటర్ లేచి, "ఇదంతా మాలెర్నె... ఫ్రెండ్ విరూపాక్షగారి మేధస్సు. మేం అనుకుంటూనే ఉన్నాము..." అని ఇంకా ఏదో చెబుతూండగానే ... ఆవేశంగా లేచి బోనులో ఉన్న బాబా దగ్గరికి పరిగె... వెళ్ళి అతన్ని పెనవేసుకుంది.

"బాబా గారు చెప్పింది ప్రతి అక్షరమూ స... మ్మూ బాబాగారితో జైలుకి పంపండి. అక్కడ ... సుఖంగా ఉంటాం. తనకెలా అనుకూలం అయితే మనుషుల జీవితాల్తో ఆడుకునే నా భర్త నాకొద్దు" ఆవేశంగా.

కోర్టుహాలులో చెలరేగిన కలకలం ఆపడం వశం కావడం లేదు.

చివరికి జడ్జి తీర్పు వాయిదా వేశాడు, మూడు తరవాత అక్టోబరు పదిహేనవ తేదీకి.

అతడు అక్టోబరు పద్నాలుగో తేదీన 'రి... అవుతున్నాడు.

(ఈ కథకి ప్రేరణ 8.7.92 ఈనాడులో వచ్చి... న్యూస్ ఐటం)

## వేశ్యావృత్తిలో 'జీవిస్తున్న' నటీమణి



పడుపువృత్తి చేసుకుంటూ పొట్టపోసుకునేవారిపై జాలి పడడం సమంజసం. పడుపు పని చేసి కొవ్వుకరిగించుకునే వారిపై జాలిపడితే అది వెర్రితనం అవుతుంది.

ప్రియకు అందమైన ముఖం, ఆరోగ్యవంతమైన శరీరంతోపాటు అదృష్టం కూడా పుష్కలంగా ఉండిసినిమాల్లో అవకాశాలొచ్చాయి. తమిళచిత్రాల్లో అరుణ్‌పాండ్యన్ సరసన, మరికొన్ని చిత్రాల్లో ప్రాధన్యత కలిగిన పాత్రలను పోషించింది.

'ప్రియ'కు సినిమాల ద్వారా వచ్చే డబ్బుసరిపోలేదు. ఆమె దృష్టి వెండితెరనుండి కన్వర్జిత్‌పై మళ్ళింది.

కన్వర్జిత్ తల్లి బక్షి అనే అతన్ని వివాహం చేసుకుంది. కన్వర్జిత్‌కి ఇదంతా నచ్చలేదు. ఆడవారిపై కసి పెంచుకున్నాడు. తన కాళ్ళమీద తను నిలబడాలనుకొని వ్యాపారం ప్రారంభించాడు. అతని వ్యాపారానికి పెట్టుబడి స్త్రీ. ముందు తను ఓ అమ్మాయిని ప్రేమించానని చెప్పి, ఆ అమ్మాయితో బిజినెస్ స్టార్ట్‌చేశాడు. కన్వర్జిత్ అదృష్టం (?) కలిసి వచ్చింది. అంచెలంచెలుగా తన వ్యాపారం వృద్ధి పొంది ఇప్పుడు వందమంది అమ్మాయిలున్నారు. ఢిల్లీలో కొన్ని బంగ్లాలు కొనుగోలు చేసి, వ్యాపారాన్ని బొంబాయి, మద్రాసులకు కూడా విస్తరించాడు.

కన్వర్జిత్ రాకెట్‌లో ప్రియ, ఆమె కజిన్ నీలవేణి చేరి నటించినందుకు తీసుకునే డబ్బుకంటే పదింతలు సంపాదించారు. ప్రియ రెండుగంటలు మగాడితో గడపడానికి ఆరునుండి పదిహేనువేల వరకూ తీసుకుంటుంది. తన దగ్గరున్న అమ్మాయిల ఖరీదు 2వేల నుండి 15వేల వరకు వుందని చెప్తూ ఈ ఖరీదు కేవలం 2 గం.లకే నని, మళ్ళీ ఆ టైందాటితే అదనంగా చార్జ్ చెయ్యడం జరుగుతుందని చెప్పాడు.

ఒక్క ప్రియ మాత్రమే కాదు. ఈ రాకెట్‌లో చాలామంది దక్షిణాది తారలున్నారు. ఇందులో పనిచేయడం ఆయా తారలకు క్రెడిట్ వంటిదని మార్చి 3న ప్రియ, నీలవేణిలతో పాటు అరెస్ట్‌అయ్యి బెయిల్‌పై విడుదలయిన కన్వర్జిత్ గర్వంగా చెప్తాడు.

తను ఎన్నిసార్లు అరెస్టయినా ఇట్టేబయటకొచ్చేస్తాననీ తన వ్యాపారాన్ని చూసి తన అమ్మ, స్టెప్‌ఫాదర్‌కూడా వ్యాపారంలో భాగస్వామి కావడం ఒక ఎత్తయితే, తనని ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య స్వచ్ఛందంగా ఈ వ్యాపారం నడపడం తనకు చాల సంతోషంగా ఉందని అంటాడు కన్వర్జిత్.

పోలీసులు మరి కన్వర్జిత్‌ని ఎందుకు వదిలి వేస్తున్నారనేది పోలీసులకే అంతు పట్టని విషయంగా మారిపోయింది.

రుక్మిణి

